***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

ప్రచురణార్థం/ ప్రసారార్థం: విజయవాడ,

తేది : 27 జూన్, 2017.

## అక్రమ అరెస్టుకు ఖండన

ప్రకాశం జిల్లా దేవరపల్లి గ్రామంలో పార్టీ సభ్యులు, సానుభూతిపరుల సమావేశం నిర్వహిస్తున్న సిపియం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పి.ఆంజనేయులుతో సహా దాదాపు 80 మందిని అరెస్టు చేయడాన్ని వామపక్ష పార్టీలు ఖండిస్తున్నాయి. అరెస్టు చేసినవారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

ప్రకాశం జిల్లా పర్చూరు మండలం దేవరపల్లి గ్రామంలో 42 దళిత కుటుంబాల వారు, గత 70 సంవత్సరాలుగా 30 ఎకరాల ప్రభుత్వ భూమిని సాగుజేసుకుంటున్నారు. వీరిలో కొందరికి 1966లో ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. స్థానిక ఎమ్మెల్యే ప్రోద్బలంతో దళితులను ఖాళీ చేయించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా సాగుదార్లు హైకోర్టును ఆశ్రయించగా వారిని ఖాళీ చేయించ వద్దని కోర్టు ఆదేశించింది. అధికార పార్టీ నాయకులు కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటే పోలీసులు సైతం వారికి అండగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో దళితుల పోరాటానికి మద్దతు తెలపడానికి వెళ్ళిన సిపియం నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తుండగా ఆకస్మికంగా పోలీసులు దాడిచేసి నేతలను, కార్యకర్తలను అరెస్టు చేశారు. సిఆర్‌పిఎఫ్ బలగాలను గ్రామంలోకి దింపి, 144 సెక్షన్ విధించి గ్రామస్తులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. హైకోర్టు తీర్పు ప్రకారం భూమిపై దళితులకు హక్కు కల్పించాలని, దళితులను సాగు చేయకుండా ఆటంకం కలిగించేవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

పోలీసుల నిర్బంధ చర్యలను ఖండించాలని ప్రజాతంత్రవాదులకు విజ్ఞప్తి చేస్తున్నాం.

| | | | |
|---|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(ఎం.ఏ.గఫూర్)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ | |
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |